## ఎన్‌స్టెప్ సర్వీసు

ఎన్‌స్టెప్ అంతర్జాల అనువర్తనం మెరుగైన ప్రాసెస్ నిర్వహణ పద్ధతులను అందిస్తుంది. అంతర్జాల అనువర్తనం ద్వారా ప్రాసెస్‌ని వినియోగంలోకి తేవడం మరియు బెయిలిఫ్‌లకు కేటాయింపులు జరపవచ్చు.

బెయిలిఫ్ ఎన్‌స్టెప్ చరవాణి అనువర్తనం ద్వారా ప్రాసెస్‌ని అందజేయవచ్చు మరియు తుది స్థితిగతులను నవీకరించవచ్చు.

## ఎన్‌స్టెప్ ప్రయోజనాలు

### పారదర్శకం & సమర్ధవంతం

ఎలక్ట్రానిక్ ప్రాసెస్‌ల ట్రాకింగ్ వలన బట్వాడా వ్యవస్థ మరింత పారదర్శకంగా మరియు సమర్ధవంతంగా పనిచేస్తుంది.

### నిజ సమయ స్థితిగతులు

పౌరులు ప్రాసెస్ సంబంధిత నిజ సమయ స్థితి-గతులను ecourts.gov.in నందు, సంక్షిప్త సందేశాల ద్వారా, స్వయంచలిత ఇ-మెయిళ్ల ద్వారా పొందవచ్చు.

### మెరుగైన పౌర సేవలు

సమాచార సరఫరా ద్వారా ఎన్‌స్టెప్ కక్షిదారులను సాధికారపరుస్తుంది. ఒకసారి కక్షిదారుడికి సర్వీస్ సంబంధించిత ఫలితం తెలిసినట్లైతే ముందు వచ్చే వాయిదాలను తగ్గించే చర్యలు తీసుకోవచ్చు.

### క్షేత్ర సహాయకుల సామర్థ్యం మరియు ఉత్పాదకతలో మెరుగుదల

ఎన్‌స్టెప్ అనువర్తనం ఉపయోగించి క్షేత్ర సహాయకులు ప్రాసెస్‌లను సులభంగా నిర్వహించవచ్చు మరియు అందజేయవచ్చు.

### ట్రాకింగ్ మరియు పర్యవేక్షణ

ఎన్‌స్టెప్ అంతర్జాల అనువర్తనం సంబంధిత న్యాయస్థాన ప్రాంగణాలలో ప్రాసెస్‌ల పర్యవేక్షణకి ఎంతగానో ఉపయోగపడుతుంది.

NSTEP

నేషనల్ సర్వీస్ అండ్ ట్రాకింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ ప్రాసెసెస్



### సంప్రదింపుల కొరకు

**ఇ-కమిటీ, భారత సర్వోన్నత న్యాయస్థానం**

ecommittee[at]aij[dot]gov[dot]in

ecourts.gov.in

Digital India Power To Empower

న్యాయ విభాగం
DEPARTMENT OF
JUSTICE

ఎన్‌స్టెప్ అంతర్జాల & చరవాణి అనువర్తనం

NSTEP

# నేషనల్ సర్వీస్ అండ్ ట్రాకింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ ప్రాసెసెస్




ఎన్‌స్టెప్ అంతర్జాల & చరవాణి అనువర్తనం

## ఎన్‌స్టెప్ గురించి

**ఎన్‌స్టెప్** అంటే భారత దేశంలోని న్యాయస్థానాల జాతీయ సర్వీస్ మరియు ఎలక్ట్రానిక్ ప్రాసెస్‌ల ట్రాకింగ్.

ఎన్‌స్టెప్ అనేది కేస్ మేనేజ్‌మెంట్ సిస్టం (సి.ఐ.ఎస్.), ఎన్‌స్టెప్ అంతర్జాల అనువర్తనం మరియు ఎన్‌స్టెప్ చరవాణి అనువర్తనాల మధ్య సహకార వ్యవస్థ.




## సి.ఐ.ఎస్.లో ప్రాసెస్ ఉత్పత్తి

న్యాయస్థాన ఉద్యోగి లేదా న్యాయాధికారి చేత సి.ఐ.ఎస్.లో ప్రాసెస్ ఉత్పత్తి చేయబడుతుంది మరియు ప్రచురించబడుతుంది.

### ప్రాసెస్ ఉత్పత్తి
సి.ఐ.ఎస్.సాఫ్ట్‌వేర్‌లో న్యాయస్థాన ఉద్యోగి లేదా న్యాయాధికారి చేత ప్రాసెస్ ఉత్పత్తి గావించబడుతుంది.

### ప్రాసెస్ ప్రచురణ
సంబంధిత న్యాయస్థాన ప్రాంగణములో ఉత్పత్తి అయిన ప్రాసెస్ సి.ఐ.ఎస్. నుండి ప్రచురించబడుతుంది.

### ప్రాసెస్ స్థితిగతులు
సంబంధిత సి.ఐ.ఎస్. వినియోగదారుడి ద్వారా ప్రాసెస్ స్థితిగతులు పర్యవేక్షించవచ్చు.

## ఎన్‌స్టెప్ అంతర్జాల అనువర్తనం

ఎన్‌స్టెప్ అంతర్జాల అనువర్తనంలో సంబంధిత న్యాయస్థానాల ప్రాసెస్‌లు వినియోగించబడతాయి మరియు క్షేత్ర సహాయకులకు కేటాయించబడతాయి.


### ప్రాసెస్ వినియోగం
అడ్మిన్ వినియోగదారుడు సిఐఎస్.లో ఉత్పత్తి అయిన ప్రాసెస్‌లను ఎన్‌స్టెప్ ద్వారా వినియోగించవచ్చు.

### ప్రాసెస్ కేటాయింపు
సంబంధిత న్యాయస్థానాలలో ఉత్పత్తి చేయబడిన ప్రాసెసులని క్షేత్ర సహాయకులకు కేటాయించవచ్చు.


### ప్రాసెస్ అందజేత
క్షేత్ర సహాయకుడి ద్వారా ప్రాసెస్ అందజేత ప్రక్రియ-ను అంతర్జాల అనువర్తనం ద్వారా పర్యవేక్షించవచ్చు.

### ప్రాసెస్ స్థితిగతులు & నిల్వ
ప్రాసెస్ స్థితిగతులు పొందవచ్చు & అందజేయబడిన ప్రాసెస్‌లు నిల్వ చేయవచ్చు.

ప్రాసెస్ పంపించబడినది




ప్రాసెస్ అందుకోబడినది




**నేషనల్ సర్వీస్ అండ్ ట్రాకింగ్ ఆఫ్ ఎలక్ట్రానిక్ ప్రాసెసెస్**

## ఎన్‌స్టెప్ చరవాణి అనువర్తనం

### కేటాయించబడిన ప్రాసెస్‌లని చూడటం
క్షేత్ర సహాయకుడు సి.ఐ.ఎస్. వినియోగదారుడి ద్వారా తనకి కేటాయించబడిన ప్రాసెస్‌లని అనువర్తనంలోకి లాగిన్ అయ్యి చూసుకోవచ్చు.

### పి.డి.ఎఫ్. చూడటం
క్షేత్ర సహాయకుడు ఎన్‌స్టెప్ అనువర్తనంలో ఉన్న ప్రాసెస్ యొక్క పి.డి.ఎఫ్. చూసుకోవచ్చు.

### ఛాయాచిత్రం సంగ్రహణ
క్షేత్ర సహాయకుడు, అందజేసిన ప్రాసెస్ యొక్క ఛాయాచిత్రాన్ని అదే ప్రదేశంలో తీసుకోవలసి ఉంటుంది.

### తెరపైన సంతకాన్ని తీసుకోవడం
క్షేత్ర సహాయకుడు స్వీకర్త యొక్క డిజిటల్ సంతకాన్ని పరికరం యొక్క తెరపైన తీసుకోవలసి ఉంటుంది.

### భౌగోళిక స్థానాన్ని భద్రపరచడం
క్షేత్ర సహాయకుడు ప్రాసెస్ అందజేసిన ప్రదేశం యొక్క భౌగోళిక స్థానాన్ని భద్రపరచవలసి ఉంటుంది.

### స్థితిగతుల నవీకరణ
క్షేత్ర సహాయకుడు సమీకరించుకున్న మొత్తం సమాచారాన్ని, కారణసహితంగా (అందజేయబడినది లేనిది) అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది.

## పౌరులకు ప్రయోజనాలు

### పారదర్శకం & సమర్థవంతం
ప్రాసెస్ బట్వాడా వ్యవస్థ మరింత పారదర్శకంగా మరియు సమర్థవంతంగా మారుతుంది.

### మెరుగైన సర్వీస్ నాణ్యతా ప్రమాణాలు
ప్రాసెస్ అందజేతకి సంబంధించిన సేవల నాణ్యతా ప్రమాణాలను ఎన్‌స్టెప్ మెరుగుపరుస్తుంది.

### నిజ సమయ నవీకరణలు పొందడం
ecourts.gov.in నందు, సంక్షిప్త సందేశాల ద్వారా, స్వయంచాలిత ఇ-మెయిల్ల ద్వారా నిజ సమయ స్థితిగతులను పొందవచ్చు.